


మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నేదునూరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు, మన్‌సాన్‌పల్లి గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

# తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

- తెలంగాణలో ప్రతిపక్షాలకు స్థానం లేదు
- అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- వేలాది కోట్లతో మహేశ్వరం అభివృద్ధి
- ఇంటింటికీ ప్రభుత్వ ఫలాలు
- మీ ఆడబిడ్డను ఆశీర్వదించండి
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



కాలనీ అసోసియేషన్ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 5: మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఏర్పడిందని, రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మహేశ్వరం మండలానికి చెందిన కొత్వాల్ చెరువు తండా, మన్‌సాన్‌పల్లి గ్రామాలకు చెందిన 150 మంది కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఆపదలో కానరాని ప్రతిపక్షపార్టీల నాయకులు ఎన్నికలు రాగానే.. ప్రజల ఇండ్ల ముందు వాలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలతో తెలంగాణలో ప్రతి పక్షాలకు స్థానం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లచ్చానాయక్, సర్పంచ్‌లు కంది అరుణ రమేశ్, మోతిలాల్‌నాయక్, ఉపసర్పంచ్‌లు బురమోని నర్సింహ యాదవ్, రాజుయాదవ్, దిద్దెల అశోక్‌కుమార్, దేవ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా

ఆర్కేపురం, నవంబర్ 5 : మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం కొత్తపేటలోని దయాకర్‌రెడ్డి కాంప్లెక్స్‌లోని మిత్ర ఫంక్షన్‌హాల్‌లో సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కాలనీ సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, అందరి ఆశీర్వాదాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితా దయాకర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, నియోజకవర్గ యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్, జిల్లెల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- సరూర్‌నగర్ హుడా కాంప్లెక్స్‌లోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి సబితాఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రేటర్ పరిధిలో సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

### బీఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదు

కందుకూరు, నవంబర్ 5: కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. నేదునూరు, మాన్యగూడ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అనేక మంది యువకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసుల రామకృష్ణరెడ్డి, సొలిపేట అమరేందర్‌రెడ్డి, శ్రీధర్, మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, రూప్ చందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

బడంగ్‌పేట్, నవంబర్ 5 : నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నిమ్మల నరేందర్‌గౌడ్, కార్పొరేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, నాయకులు కృష్ణ, రాము, నాయక్, బాబుబాయ్, రవినాయక్, రమేశ్ నాయక్ తదితరులు ఉన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి..

కందుకూరు, నవంబర్ 5: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం కందుకూరు, సాయిరెడ్డిగూడ, రాచులూరు, తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మాజీ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, చిర్ర సాయిలు, సామ మహేందర్‌రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, డైరెక్టర్ సురుసాని శేఖర్‌రెడ్డి, పొట్టి ఆనంద్, సురుసాని సుదర్శన్‌రెడ్డి, గండు నర్సింహ, మన్నే సురేందర్, ఎడ్ల ఉదయ్. కృష్ణారెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, గణేశ్, హనుమంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాములు, రాజు పాల్గొన్నారు.



కందుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

### అభివృద్ధిని చూసి గెలిపించాలి

మహేశ్వరం, నవంబర్ 5: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య తెలిపారు. ఆదివారం మహేశ్వరం మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, కాకి కుమార్, దోమ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఏ సమీర్, కరోళ్ల రాజేశ్, కరోళ్ల చందు, కటికెల శ్రీనివాస్, కటికెల మైసయ్య, బాల్‌రాజ్, రాఘవేందర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### యువగర్జన సభకు బీఆర్ఎస్ యువనాయకులు

కందుకూరు, నవంబర్ 5: మీర్‌పేట్‌లో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువగర్జన సభకు యువనాయకులు తరలివెళ్లారు. మండల యువజన విభాగం అధ్యక్షుడు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం నుంచి శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. యువగర్జన సభకు వెళ్లిన వారిలో యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, రామాన్‌జన్, గొర్రెంకల రామకృష్ణ, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, డైరెక్టర్లు సురుసాని శేఖర్‌రెడ్డి, పొట్టి ఆనంద్, పాండురంగారెడ్డి, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు గిరిజన ఆత్మీయ సమ్మేళనం

మహేశ్వరం, నవంబర్ 5: నేడు గిరిజన ఆత్మీయ సమ్మేళనం తుక్కుగూడలోని ఇమాంగూడ ఫ్యాబ్‌సిటీ ఎదురుగా నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి గిరిజన సోదరులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున్న పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు.




మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస పార్టీలో చేరిన కేసీతండా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు



సీనియర్ సిటిజన్ల సమావేశంలో పాల్గొన్న మంత్రి సబితాఇంద్రారెడ్డి




అమీర్‌పేట్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, తదితరులు



కందుకూరులో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



మహేశ్వరంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి

## అయప్పలకు.. ఆర్టీసీ సేవలు

మహేశ్వరం, నవంబర్ 5: అయప్ప మాలధారణ చేసిన స్వాములకు శబరిమల యాత్రకు సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తున్నామని మహేశ్వరం డిపో మేనేజర్ ఎం.మోహన్‌రెడ్డి తెలిపారు. అయప్ప స్వాములు శబరి యాత్రకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని అయప్ప స్వాములు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బస్సులను కావాలనుకునే వారు మహేశ్వరం డిపోలో సంప్రదించాలని అన్నారు.

## బెల్టుషాపులపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

మహేశ్వరం, నవంబర్ 5: అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించిన ఘటన మహేశ్వరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ వీణారెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారుల అనుమతులు లేకుండా నిలువ చేసిన బెల్టు షాపులపై ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కందుకూరు, మహేశ్వరం మండలాల్లోని బెల్టు షాపులపై దాడులు చేయగా 1600 లీటర్ల బెల్లం పానకం, 1.65 జేఎంఎల్, 15.6 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని తెలిపారు.